## వైన్‌షాప్‌లో చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

సీసీసీ నస్పూర్, మే 30: సీసీసీ నస్పూర్‌లోని ఏఎస్‌ఆర్ వైన్ షాప్‌లో జరిగిన చోరీ కేసు నిందితుడు కట్ట అన్సర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సీసీసీ నస్పూర్ ఎస్ఐ ఉపేందర్‌రావు విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నస్పూర్ పట్టణంలోని తెలంగాణ విగ్రహం సమీపంలో గల ఏఎస్‌ఆర్ వైన్ షాపులో ఈ నెల 21న చోరీ జరిగింది. చోరీ విషయంపై వైన్స్ నిర్వాహకుడు రాముల సుగుణాకర్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశాడు. ఈ దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ ఉపేందర్‌రావు నిందితులను పట్టుకోవడానికి మూడు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలించారు. ఈనెల 29న సాయంత్రం నస్పూర్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన కట్ట అన్సర్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఆయనను అదుపులోకి తీసుకుని విచారించగా, చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడని ఎస్ఐ వివరించారు. కట్ట అన్సర్ తన స్నేహితుడు హేమంత్‌తో కలిసి వైన్ షాపులో చోరీ చేశారని, హేమంత్ పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. నిందితుడి నుంచి రూ.1000 నగదు, ఒక మోటర్ సైకిల్, దొంగతనం చేయడానికి ఉపయోగించిన ఇనుపరాడ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. చోరీ కేసులో నిందితుడిని చాకచాక్యంగా పట్టుకున్న సీసీసీ నస్పూర్ పోలీసులను మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాశ్, సీఐ ఆకుల అశోక్ అభినందించారు.

## దండేపల్లి తహసీల్దార్‌గా రోహిత్

దండేపల్లి, మే 30 : దండేపల్లి మండల తహసీల్దార్‌గా రోహిత్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన సంధ్యారాణి వేమనపల్లి మండలానికి బదిలీపై వెళ్లగా రోహిత్ బదిలీపై వచ్చారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PASSPORT LOST
I, MEDAPATLA ANIL S/o. SATHANNA R/o. Revojipet Village, Mandal Dasturabad Dist. Nirmal, T.S., I lost my Passport bearing No. N5600537 while travelling on bike Revojipet to Dasturabad on 08-02-2025 if any body found contact No.
95733 95634

CHANGE OF NAME
By this deed I, the under signed BANDA RAMYA W/o. KIRAN, R/o. H.No. 2-96/B Revojipet Village, Mandal Dasturabad Dist. Nirmal, Telangana 504202 I Changed my name from BANDA PAVANI W/o. BANDA KIRAN to BANDA RAMYA W/o BANDA KIRAN for all future Purpose.

CHANGE OF NAME
By this deed I, The under signed ANUGU UDAY REDDY S/o. NARSA REDDY R/o.H.No.2-5, Village Jafrapur Mandal: Soan, Dist. Nirmal. Telangana - 504105, I Changed my name from ANUGULA UDAY KUMAR S/o. NARSA REDDY to ANUGU UDAY REDDY S/o. NARSA REDDY for all future purpose.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## పంచాయతీ కార్యదర్శి మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న అధికారులు, కార్యదర్శులు

దండేపల్లి, మే 30 : దండేపల్లి మండలంలో గతంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన చంద్రమౌళి గుండెపోటుతో మృతి చెందడంపై దండేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జె ప్రసాద్, ఎంపీవో ప్రసాద్, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రావణ్, జిల్లా పంచాయతీ కార్యదర్శుల అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జిల్లా టీపీఎల సంఘం అధ్యక్షుడు జగన్, తదితరులు పాల్గొన్నారు.

**కోటపల్లి, మే 29 :** జన్నారం మండలం ఇందన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి అకాల మరణానికి కోటపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో అక్బర్ మోహియొద్దీన్, సీనియర్ అసిస్టెంట్ స్మిత, టైపిస్ట్ దెందుకూరి శివనాగ సాత్విక్, ఏపీవో వెంకటేశ్వర్లు, ఈసీ నాగేందర్, పంచాయతీ కార్యదర్శులు రాళ్లబండి సంతోష్, బానోత్ సత్యనారాయణ, తిరుపతి పాల్గొన్నారు.



సంతాపం పాటిస్తున్న కోటపల్లి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

## బీఆర్‌ఎస్ కార్యకర్త కూతురి వివాహానికి సాయం



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న నాయకులు

దండేపల్లి, మే 30 : దండేపల్లి మండలం కాసిపేట గ్రామం బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త హైమద్ కూతురు వివాహానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ అందజేసిన రూ.10 వేలను మండల నాయకులు ఆశెట్టి వెంకటరమణ, అక్కల రవీందర్ అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసు శంకర్, నానవేణి హరీశ్, బిల్లకూరి మహిపాల్, వెంకటేశ్, మహేశ్, ఖాదర్ ఖాన్ తదితరులున్నారు.

## బస్తీ దవాఖాన ప్రారంభం

చెన్నూర్, మే 30: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో బస్తీ దవాఖానను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను శుక్రవారం ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ మురళీకృష్ణ, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం..

జైపూర్, మే 30: అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అధికారులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అర్హులను గుర్తించి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు. రాజీవ్ యువ వికాసం అర్హులకు అందిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ కుమార్‌దీపక్‌తో కలిసి శెట్‌పల్లిని సందర్శించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శెట్‌పల్లి, నర్సింగాపూర్, బెజ్జాల, కుందారం, వేలాల, పౌనూర్, శివ్వారం గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ కాపీలను అందించారు.

## 'వేసవి' ప్రణాళిక విజయవంతం

మంచిర్యాలటౌన్, మే 30: వేసవి కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేశామని మంచిర్యాల సర్కిల్ విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్ తెలిపారు. గత సంవత్సరం నవంబర్ నెల నుంచి వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని , అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడంతో విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించామని తెలిపారు. ఇందులో భాగంగా లోడ్ పెరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో 3.15, 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. మరి కొన్ని చోట్ల 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచినట్లు తెలిపారు. ఇప్పటివరకు 7 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 5 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని చెప్పారు ప్రత్యేక కార్యాచరణ ద్వారా ఎక్స్‌టెన్షన్/ ప్రత్యేకమైన వీసీబీ ఏర్పాటు చేసి, అన్ని ఫీడర్ లు వేరుగా చేయడం వలన విద్యుత్ అంతరాయాలు తగ్గాయని వివరించారు. ప్రకృతి వైపరీత్యాలతో సాంకేతికంగా సమస్యలు ఏర్పడినప్పుడు లేదా సబ్ స్టేషన్ల నిర్వహణ చేపడుతున్నప్పుడు అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా చేసేందుకు ఇం టర్ లింకింగ్ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు.

## డీలర్లకు మిషన్ల అందజేత

మంచిర్యాల (ఏసీసీ), మే 30: డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఎరువులు విక్రయించే డీలర్లకు నస్పూర్ మండలంలోని సీతారాంపల్లి రైతు వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో ఈపీవోఎస్ ఎల్1 అనే కొత్త మిషన్ల ని స్పిక్ ఫెర్టిలైజర్ అనే కంపెనీ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన శుక్రవారం అందజేశారు.

## కస్తూర్బాలో అడ్మిషన్లు ప్రారంభం

బెజ్జూర్, మే 30 : బెజ్జూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం/జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి ప్రారంభించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో ద్వారా ఎస్‌వో అరుణా తెలిపారు. ఈ సందర్భంగా ఇంగ్లిష్ మీడియం 6వ తరగతిలో 20 సీట్లు ఖాళీ ఉన్నట్లు, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో సీఈసీ 30 ఖాళీలు, ఎంపీహెచ్‌డబ్ల్యూలో 30 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.

# సిరొంచ, కాళేశ్వరానికి బస్సుల్లేవ్ !

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పల్లె వెలుగు బస్సులను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చిన ఆర్టీసీ అధికారులు
- కొన్ని గ్రామాల్లోని స్టాప్‌లలో బస్సులు ఆపడం లేదని ప్రయాణికుల ఆందోళన



చెన్నూర్ బస్టాండ్‌లో సిరొంచ, కాళేశ్వరం రూట్‌లో బస్సు కోసం ప్రయాణికుల పడిగాపులు

కోటపల్లి, మే 30 : చెన్నూర్ నుంచి సిరొంచ, కాళేశ్వరం రూట్‌లో సరిపడా బస్సులు నడపకపోవడంతో ఆర్టీసీ ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. చెన్నూర్ నుంచి సిరొంచ, కాళేశ్వరం మార్గంలో ఉదయం 7:30 గంటల తర్వాత ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులను నడపకపోతుండడంతో సామాన్యులకు ప్రైవేట్ వాహనాలే దిక్కవుతున్నాయి. ఉదయం 10:30 పల్లె వెలుగు బస్సు ఉన్నప్పటికీ ఈ బస్సుకు ఎక్స్‌ప్రెస్ బస్సు బోర్డు పెట్టి నడిపిస్తుండగా, పారుపల్లి ఎక్స్ రోడ్డుతో పాటు రాంపూర్, దేవులవాడ, బబ్బెరచెలుక, లక్ష్మీపూర్ బస్ స్టాప్‌లో ఈ బస్సు ఆగడం లేదు. దీంతో ఉదయం పూట బస్సులు లేక ఈ మార్గంలో ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 7:30 నుంచి 10:30 గంటల వరకు ఆర్టీసీ సేవలు లేకపోవడంతో బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిపోవడంతో పాటు ఏదైనా బస్సు వస్తే సీట్ల ఎగబడాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల సమయంలో రెట్టింపు చార్జీలు వసూల్ చేసి బస్సులను నడిపిన ఆర్టీసీ పుష్కరాలు ముగిసిన అనంతరం బస్సులను పూర్తిగా తగ్గించడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది.

**పల్లె వెలుగు బస్సుకు ఎక్స్‌ప్రెస్ బోర్డు**

సిరొంచ, కాళేశ్వరం రూట్‌లో బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండగా, ఈ రూట్‌లో నడిచే పల్లె వెలుగు బస్సుకు ఎక్స్‌ప్రెస్ బోర్డు పెట్టి చార్జీలు వసూలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అలాగే ఈ మార్గంలో ఒక కొల్లూరులోనే ఎక్స్‌ప్రెస్‌కు బస్టాప్ ఉండగా, చెన్నూర్ మండలంలో అక్కెపల్లి, చింతలపల్లి గ్రామాలతో పాటు కోటపల్లి మండలం పారుపల్లి రూట్ నుంచి జనగామ మార్గంలో ప్రయాణించే వారు. రాంపూర్, దేవులవాడ, బబ్బెరచెలుక, లక్ష్మీపూర్, వెలమపల్లి గ్రామాలకు ఆర్టీసీ సేవలు అందకుండా పోతున్నాయి. మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల్లో మహిళల ప్రయాణికుల సంఖ్య పెరగగా, వీరిని ఇబ్బందులకు గురి చేసి ప్రైవేట్ వాహనాల వైపు దారి మళ్లించేలా ఆర్టీసీ వ్యవహరిస్తున్నదని మహిళా ప్రయాణికులు విమర్శిస్తున్నారు. ఈ విషయమై మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌ను వివరణ కోరగా రెండు పల్లె వెలుగు బస్సులను మాత్రమే ఎక్స్‌ప్రెస్ బస్సులుగా మార్చామని, సిరొంచ, కాళేశ్వరం రూట్‌లో బస్సుల షెడ్యూల్‌ను చూసి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామని చెప్పారు.

జర్నలిస్టు మునీర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత



# కవితక్క పరామర్శ

మంచిర్యాలటౌన్/సీసీసీ నస్పూర్, మే 30 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత శుక్రవారం మంచిర్యాల జిల్లాలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎండీ మునీర్ నివాసానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే నస్పూర్ పట్టణంలోని ఏఎస్‌ఆర్ నగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ యూత్ విభాగం, జాగృతి జిల్లా నాయకుడు కందుల ప్రశాంత్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో జైలుకు వెళ్లి రాగా, ఆమె స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. కవితను చూడగానే ఆయన కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఆమె వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ సర్కారు ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతుందని, మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందితే కనీసం మానవత్వాన్ని చూపించకుండా వారి అంతిమ సంస్కారం కోసం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు ఇవ్వని సంస్కారం లేని పార్టీ బీజేపీ అని విమర్శించారు. ఈవైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆపరేషన్ కగార్‌ను ఆపాలని పదేపదే కోరినా స్పందించకుండా, మారణ కాండ, విధ్వంసకాండలను కొనసాగించడం దుర్మార్గమని అన్నారు.

ఇక కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతీ పుష్కరాలకు స్థానిక ఎంపీ వంశీని పిలవకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో యాదగిరి గుట్టలో కూడా ఇలాగే చేశారని ఆమె గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులంతా పైన కూర్చుని, దళితుడైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మాత్రం కింద ఆసనాల్లో కూర్చోబెట్టి అవమానించారని మండిపడ్డారు. ఆమె వెంట తెలంగాణ జాగృతి నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మునీర్ తనయుడు మయూర్, సోదరుడు ఎండీ సందాని ఉన్నారు.

## నేడు జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి రాక

నస్పూర్, మే 30 : నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 31న జరిగే సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్ రాజ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) రానున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు జరిగే సమావేశానికి జిల్లాలోని అధికారులతో పూర్తి వివరాలతో హాజరు కావాలన్నారు.

## దోస్త్ అడ్మిషన్లు ప్రారంభం

చెన్నూర్ రూరల్, మే 30: మండలంలోని కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పట్వర్ధన్ శుక్రవారం తెలిపారు. ఫేజ్ 2 అడ్మిషన్లకు జూన్ 13 చివరి తేదీ అని కళాశాల ఆయన తెలిపారు. కళాశాలలో దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## లక్షెట్టిపేట సీఐగా రమణమూర్తి

లక్షెట్టిపేట, మే 30: లక్షెట్టిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా డీ రమణమూర్తి శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ సీఐగా విధులు చేపట్టిన అల్లం నరేందర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో సీఐగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐని లక్షెట్టిపేట ఎస్ ఐ సురేశ్, జన్నారం ఎస్ ఐ రాజవర్ధన్, దండేపల్లి ఎస్ ఐ తహసొద్దీన్‌తో పాటు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, మొక్కలు అందజేశారు.

## అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

- నమస్తే కథనానికి స్పందన



అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారి రమేశ్

బెల్లంపల్లి, మే 30: బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు పద్మశాలీ భవన్ వెనుక ప్రహరీని ఆనుకొని నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. సదరు సింగరేణి స్థలాన్ని అక్రమార్కులు కబ్జా చేస్తున్నారని శుక్రవారం 'నమస్తే తెలంగాణ దినపత్రిక'లో ప్రముఖంగా ప్రచురించడంతో రెవెన్యూ అధికారులు స్పందించారు. తహసీల్దార్ ఎల్. కృష్ణ వెంటనే స్పందించి సదరు కబ్జా స్థలం, అక్రమ నిర్మాణంపై విచారణ జరిపించాలని ఆర్ఐ రమేశ్‌ను ఆదేశించారు. రంగంలోకి దిగిన ఆర్ఐ ఆక్రమిత స్థలం, నిర్మాణాన్ని పరిశీలించారు. సింగరేణి స్థలం కావడంతో నిర్మాణాలు చేపట్టవద్దని సదరు అక్రమార్కులను హెచ్చరించారు. సదరు స్థలంలో ఇక ముందు నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ, సింగరేణి స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే రెవెన్యూ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అలాంటి ప్రయత్నాలు చేస్తే వెంటనే విరమించుకోవాలని తెలిపారు.

## అటవీ అధికారులపై రైతుల ఆగ్రహం

పెంచికల్ పేట్, మే 30 : బెజ్జూర్ రేంజ్ పరిధిలోని జైహింద్‌పూర్ గ్రామ శివారులో అటవీశాఖ అధికారులు కందకాలు తవ్వడానికి రావడంతో రైతులు అడ్డుకున్నారు. శుక్రవారం అటవీశాఖ అధికారులు కందకాలు తవ్వడానికి పోడు భూమి వద్దకు ట్రాక్టర్లు పట్టుకొని రాగా ఈ విషయం తెలిసిన రైతులు మొక్కలు నాటే కార్యక్రమం పేరుతో తమ భూములను స్వాధీనం చేసుకోవద్దని అడ్డుకున్నారు. పోడు భూమి కేసు కోర్టులో ఉన్నప్పటికీ కోర్టు తీర్పు రాకుండానే మొక్కలు నాటడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వడానికి వచ్చామని అటవీ అధికారులు తెలిపారు. ఎస్ఐ కొమురయ్య వచ్చి ఇరువురితో మాట్లాడి గొడవలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

- మంచిర్యాల అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్

నస్పూర్, మే 30 : జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ అన్నారు. శుక్రవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి రేషన్ డీలర్లు, ఈ-పాస్ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత అకాల వర్షాల పరిస్థితుల దృష్ట్యా రాబోయే 3 నెలల కాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం రేషన్ సన్నబియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ మేరకు రేషన్ డీలర్లు నిబంధనలు పాటించాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రతి లబ్ధిదారుడికీ బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

**పొగాకుకు దూరంగా ఉండాలి**

మంచిర్యాల అర్బన్, మే 30 : ప్రతి ఒక్కరూ పొగాకుకు దూరంగా ఉండాలని మంచిర్యాల జిల్లా వైద్యాధికారి డా.హరీశ్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్యాధికార్యాలయంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. 1988 సంవత్సరం నుంచి ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పొగాకు వస్తువులతో అనర్థాలను వివరించారు. సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎం ఆఫీస్ ఎదుట సులభ్ కార్మికుల ధర్నా




శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న సులభ్ కాంప్లెక్స్ కార్మికులు

శ్రీరాంపూర్, మే 30 : సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సులభ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌బ్రహ్మానందం ఆధ్వర్యంలో సులభ్ కార్మికులు శుక్రవారం శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ ఎదుట ధర్నాచేశారు. అనంతరం జీఎం శ్రీనివాస్‌కు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జి మల్లేశ్, రమేశ్, మంతెన లక్ష్మయ్య, వెంకటేశ్, రాజు, విజయలక్ష్మి, సుగుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు తాళం

బెల్లంపల్లి, మే 30: పట్టణంలోని పద్మశాలీ భవన్ ముందు ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు శుక్రవారం రెవెన్యూ అధికారులు తాళం వేశారు. కమ్యూనిటీ హాల్‌తో పాటు అక్కడి స్థలాన్ని వ్యాపార అవసరాలకు వాడుకుంటున్నారని దళిత సంఘాల నాయకులు ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు వినత పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సదరు రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు సమక్షంలో తాళం వేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు కుంబాల రాజేశ్, ఉపాధ్యక్షుడు బందెల మురళి, కుష్ణపల్లి రాజలింగు, గౌరవ సలహాదారులు కాంపెల్లి రాజం, కార్యదర్శులు గద్దల కుమార్, కాంపెల్లి సతీశ్, ఎలుక ఆకాశ్, నాతరి కిరణ్, ఎనగందుల నరేశ్, సిరికొండ మహేందర్, కడపాక శంకర్ పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా కార్యవర్గం

రెబ్బెన, మే 30: రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని సీఈఆర్ క్లబ్‌లో శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక జనరల్ బాడీ సమావేశం నిర్వహించి 2025-29 వరకు నూతన కమిటీ ఎన్నుకున్నట్లు తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరి, అబ్జర్వర్ బీ.శ్యామ్ తెలిపారు. చీఫ్ పాట్రాన్ లుగా ఆర్.నారాయణరెడ్డి, జీ జగన్నాథం, కేవీ ప్రతాప్, జీ భీమ్లానాయక్, అధ్యక్షుడుగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కే.భాస్కర్, బీ.గోవర్ధన్‌రెడ్డి,జీ.ఈశ్వర్, వీ.మహేందర్, మారిన శృతి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.తిరుపతి, కోశాధికారిగా యు.శంకర్, జాయింట్ సెక్రటరిలుగా ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.గోపాల్, సాంబశివ రావు, ఎల్.హరిలాల్, అంకం సరిత, ఆర్గనైజింగ్ సెక్రటరిగా పీ.బానయ్య, ఈసీ మెంబర్లు మారిన చందర్, గుజ్జ మల్లేశ్, ఆర్వీ రామకృష్ణ, కే.మల్లేశ్, వీ.సతీశ్, రెడ్డి సతీశ్, జీ శ్రీధర్, పీ శ్రీనివాస్, ఏ.జ్యోతి, జీ వెంకన్న, బీ.క్రాంతికుమార్, కే.శరత్‌యాదవ్, అడ్వైజర్లుగా ఎం.లక్ష్మణ్, ఆర్.శ్రీనివాసరెడ్డి, పీ.సాంబయ్య, పీ.సదానందం, ఏ.వెంకటేశ్వర్లు ఎన్నిక కాగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఈసీ మెంబర్ ఆర్.శ్రీనివాసరెడ్డి హాజరు కాగా ఎలక్షన్ అఫీసర్‌గా ఆర్.గోపాల్ వ్యవహరించారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు



తల్లిదండ్రులు, పెద్దలతో మాట్లాడుతున్న డీసీపీవో బూర్ల మహేశ్

పెంచికల్ పేట్, మే 30 : బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీవో బూర్ల మహేశ్ హెచ్చరించారు.శుక్రవారం మండలంలోని చెడ్వాయి కొత్తగూడెం గ్రామానికి చెందిన మైనర్ బాలికకు బాల్య వివాహం జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి బంధువులు, కుటుంబ సభ్యులు, కుల పెద్దలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా విధించి, నాన్‌బెయిలబుల్ కేసులను నమోదు చేస్తామన్నారు.బాల్య వివాహాలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నంబర్ 1098 లేదా 112 లకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్ కౌన్సిలర్ రవళి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హసీనా, కానిస్టేబుల్ సురేశ్, సాయిలత పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఆసిఫాబాద్ టౌన్, మే 30: బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. శుక్రవారం జిల్లా విద్యా శాఖ, ప్రజ్వల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్, మోడల్ పాఠశాల ఉపాధ్యాయినులకు నిర్వహించనున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, శరీర పెరుగుదల మార్పులు, దాని పర్యావసనాలపై వివరించాలని సూచించారు. సైబర్ ట్రాఫికింగ్‌పై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జీసీడీవో శకుంతల, కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, ప్రజ్వల స్టేట్ కోఆర్డినేటర్ మహ్మద్ సిరాజ్, అనిల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

ఆసిఫాబాద్ టౌన్, మే 30: బడీడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని డీడీ రమాదేవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన బడిబాట సన్నాహక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ జూన్ 6 నుంచి 19 వరకు జిల్లాలో జరుగనున్న బడిబాట కార్యక్రమానికి ఉపాధ్యాయులు షెడ్యూల్ ప్రకారం పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, క్రీడాధికారి మీనారెడ్డి, వార్డెన్స్, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల ధర్నా

ఆసిఫాబాద్ టౌన్, మే 30: ఉపాధి హామీ పనులు చేస్తున్న చోట మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉపాధి హామీ కూలీలతో కలిసి ధర్నా చేశారు. జాబ్ కార్డు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్సులు ఇవ్వాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ డేవిడ్, డీఆర్డీవో దత్తారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి టికానంద్, కార్తీక్, టీపీజీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బక్కన్న, నాయకులు, తిరుపతి, శ్రీకాంత్, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

రెబ్బెన, మే 30: చిన్నారులు ఆసక్తి ఉన్న ఆటలో నైపుణ్యం పెంచుకొని జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఏరియా లోని గోలేటి భీమన్న క్రీడామైదానంలో శుక్రవారం బెల్లంపల్లి ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో నెల పాటు నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. జూన్ 2వ తేదిన భీమన్న క్రీడామైదానంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు ఏరియా అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖైరగూడ ఓసీపీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఖైరగూడ ఓసీపీ పీవో మచ్చగిరి నరేందర్, ఏరియా ఎస్‌వోటూజీఎం రాజమల్లు, డీజీఎం(సివిల్) మదీన బాషా, ఏరియా ఇంజినీర్ రామనాథం, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీవైపీఎం వేణు, సీనియర్ పీవో ప్రశాంత్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కిరణ్‌బాబుతో పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవ లోగో ఆవిష్కరణ

మందమర్రి, మే 30: కార్మిక కుటుంబాల సంక్షేమంలో భాగంగా మందమర్రి పట్టణంలో సింగరేణి ఉన్నత పాఠశాలను ప్రారంభించి వచ్చే జూన్ నాటికి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించనున్న పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల లోగోను శుక్రవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోమందమర్రి ఏరియా జీఎం జీ.దేవేందర్, అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ పాఠశాలలో ఇప్పటి వరకు సుమారు 40 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసించి దేశ విదేశాల్లో అనేక హోదాల్లో స్థిరపడ్డారని, సింగరేణి సంస్థలో కూడా అనేక మంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. జూన్ మొదటి వారం నుంచే స్వర్ణోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జీ .శ్రీనివాస్, కరస్పాండెంట్, పీఎం శ్యాంసుందర్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జీ.శ్రీనివాస రావు, ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓరియంట్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా పోటీ



మాట్లాడుతున్న సత్యపాల్ రావు

కాసిపేట, మే 30 : కాంగ్రెస్ పార్టీకి, పార్టీలకు అతీతంగా ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తానని యూనియన్ అభ్యర్థి కొక్కిరాల సత్యపాల్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్(అదానీ) సిమెంట్ కంపెనీ ముందు యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు, స్థానిక ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి సంయుక్తంగా గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి సత్యపాల్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ నుంచి అభ్యర్థిగా ముగ్గురు ఎమ్మెల్యేలు ప్రకటించిన అభ్యర్థి ఇటీవల బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వచ్చిన వారని గుర్తు చేశారు. ఇది పూర్తిగా కార్మికులకు సంబంధించి జరిగే ఎన్నికలని, పార్టీలకు ఏం సంబంధం లేదని, కార్మికులు, ఆదివాసీల మద్దతుతోనే పోటీ చేస్తానని, పార్టీలకు ప్రమేయం లేదన్నారు. బెల్లంపల్లిలో ముగ్గురు ఎమ్మెల్యేలు సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థిని ప్రకటించడంపై ఆదివాసీ సంఘాల నాయకులు మండిపడ్డారు. కార్మికుల సమస్యలపై వారికి అవగాహన లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అచ్యుత్ రావు, కృష్ణారావు, భీమిని మహేందర్, ధర్మరావు, జనార్దన్, కనక రాజు, రొడ్డ కృష్ణన్న, కేశవరావు, కొమ్మెల బాపు, మెరుగు శంకర్, జంగు పటేల్, సత్యనారాయణ, వేముల కృష్ణ, ఎనగందుల వెంకటేశ్, పర్వతి మల్లేశ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.